# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.16-12-2017.**

## క్రిమినల్ జువనైల్ జస్టిస్ సిస్టంపై ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారుల సమన్వయ సదస్సు

క్రిమినల్ జువనైల్ జస్టిస్ సిస్టం వ్యవస్థలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు, న్యాయ వ్యవస్థలో క్రొత్తగా వస్తున్న చట్టాలు, వాటిని అమలు పరిచే విధానాల గురించి ప్రాసిక్యూటర్లు మరియు పోలీస్ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పరస్పరం చర్చించుకుని త్వరిత గతిన కేసులను వేగవంతం చేయునిమిత్తం ది.16.12.2017న సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోర్టు ఆవరణంలో గల న్యాయ సేవాసదన్ నందు కృష్ణా జిల్లా మచిలీసపట్నం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటి వారిచే సదస్సును నిర్వహించడం జరిగింది .

సూర్యారావు పేటలోని కోర్టు ఆవరణంలోని న్యాయసేవా సదన్ నందు నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం గారు, జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, విజయవాడ యమ్.ఎస్.జె శ్రీ రవీంద్రబాబు గారు, కృష్ణా జిల్లా మచిలీసపట్నం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటి శ్రీ లక్ష్మణరావు గారు, ఆర్‌డిఒ శ్రీ అంబేత్కర్ గారుజాయింట్ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ శ్రీ బైరా రామకోటేశ్వరరావు, అడ్మిన్ డిసిపి శ్రీ బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్ గారు, మరియు కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రాసిక్యూటర్లు, కోర్టుమాటరింగ్ సిస్టం సిబ్బంది హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు మాట్లాడుతూ... నిత్యం పెరుగుతున్న కేసులు, మారుతున్న విధానాల నేపథ్యంలో అవగాహన పెంపొందించుకోవాలని, అండర్ ట్రైల్ ప్రిజనర్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, క్రిమినల్ జువనైల్ సిస్టంను త్వరిత గతిన అమలు పరచాలని, పెండింగ్‌లో వున్న 2012కు ముందు కేసులను ఇటు దర్యాప్తు అధికారులు మరియు ప్రాసిక్యూటర్లు సమన్వయంతో వ్యవమరించి త్వరితి గతిన పరిష్కరించాలని అదేవిదంగా 2012కు ముందు ఉన్నటువంటి నాన్‌బైల్‌బుల్ వారెంట్‌లను త్వరిత గతిన పరిష్కరించి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు భాధ్యత తీసుకుని పోలీసులు పెట్టిన కేసులు త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే పోలీసులు దర్యాప్తు జరిపే విధానం, చార్జిషీటు ధాఖలు వంటి సమయాల్లో లోపాలు లేకుండా బాధ్యతగా కృషి చేయాలని, తద్వారా నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకొవలన్నారు.

-- xx --